
## ఘనంగా మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

- రైతులు, వ్యాపారులు మార్కెట్ ను సద్వినియోగం చేసుకోవాలి
- గత ప్రభుత్వ హయాంలో మిల్లర్ల వద్ద కమీషన్లు వసూలు చేశారు
- మొదటి నుంచి కాంగ్రెస్ జెండాను మోసిన వారికే ప్రాధాన్యత
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



8 లో

శ్రీ దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం | 15 | అక్టోబర్ | 2024 | పేజీలు : 15





# దేశ అభివృద్ధి కోసమే పని చేస్తున్న బీజేపి

- రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు తీసుకొచ్చిన ఘనత మోడిదే
- ఢిల్లీ నుంచి గల్లీ దాకా దేవాలయాలను అభివృద్ధి చేయడమే మోడీ సర్కార్ ధ్యేయం
- దేశ వ్యాప్తంగా 150 దేవాలయాలను పరిగణలోకి తీసుకున్నాం
- కుల మతాలకు తేడా లేకుండా దేశంలో జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొంటున్నారు
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

2 లో

# మోదీ పాలన పై దేశ ప్రజల్లో విశ్వాసం

- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగురేస్తాం
- కేంద్ర ప్రభుత్వ నిధులతోనే వరంగల్ నగరంలో అభివృద్ధి
- బీజేపీ పార్టీ మరింత బలపడేలా సభ్యత్వ నమోదు
- ప్రణాళిక లేకుండా మూసీ సుందరీకరణకు లక్ష కోట్లా ?
- రాష్ట్ర ప్రభుత్వం 400ఎకరాలను సమకూర్చితే మామునూరు కు ఎయిర్ పోర్ట్
- భారాస,కాంగ్రెస్ పార్టీల పాలన ఒకే విధంగా ఉంది
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి




గీసుగొండ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు మహోత్సవం-2024 లో భాగంగా వరంగల్ జిల్లా బీజేపీ కార్యాలయం ధర్మారంలో ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లాల సభ్యత్వ సమీక్ష సమావేశం వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ పార్టీ మరింత బలపడేలా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు.రాష్ట్రంలోని గ్రామాల వారీగా పార్టీని మొదటి స్థానంలో తీసుకెళ్లేలా పోలింగ్ బూత్ స్థాయి నుంచి సభ్యత్వ నమోదు

మిగతా 2లో..

## జిల్లా కేంద్రానికి చేరుకున్న సీఎం కప్ క్రీడా జ్యోతి

- ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే, గండ్ర కలెక్టర్ రాహుల్ శర్మ
- హనుమాన్ దేవాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సాగిన టార్చ్ ర్యాలీ




7 లో

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి

- జిల్లాకు చేరిన సీఎం కప్ క్రీడాజ్యోతి
- తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 14 (మేజర్ న్యూస్): సీఎం కప్ క్రీడోత్సవాలకు సంబంధించిన క్రీడాజ్యోతి ర్యాలీ సోమవారం ములుగు కు చేరుకుంది. క్రీడాజ్యోతి ర్యాలీకి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఘన స్వాగతం పలికారు. అనంతరం జెండా ఊపి ర్యాలిని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం త్వరలో జరగబోయే సీఎం కప్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించి

మిగతా 2లో..





## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి



మొదటి పేజీ తరువాయి..

పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి ఎక్కువ క్రీడాకారులు పాల్గొనే విధంగా అవగాహన కల్పించడమే ముఖ్య లక్షమని అన్నారు. గ్రామీణ స్థాయి నుండి యువత పెద్ద ఎత్తున సీఎం కప్ క్రీడలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అద్భుత అవకాశాన్ని



యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు పరిపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని అన్నారు. మన జిల్లా నుండి ప్రపంచ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులు తయారు కావాలని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో మన రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు అట్టహాసంగా సుమారు 500 మంది క్రీడా భిమానులతో క్రీడాజ్యోతి ర్యాలీ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు సాగింది. ములుగులో ర్యాలీ అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు క్రీడాకారుల టార్చ్ ర్యాలీ బయలుదేరింది. అంతకుముందు ములుగు మండలం ఇంచెర్ల గ్రామం ఎర్రి గట్టమ్మ వద్ద స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు అనువైన 38 ఎకరాల స్థలాన్ని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తొ కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, యువజన క్రీడల అధికారి తుల రవి, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, క్రీడాకారులు, యువతి, యువకులు, విద్యార్థి, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ పై యువకుల దాడి

గీసుగొండ అక్టోబర్14 మేజర్ న్యూస్ (సూర్య) మామునూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ బి.బిక్షపతి పై ధర్మారం గ్రామానికి చెందిన యువకులు దాడిచేసినట్లు గీసుగొండ సీఐ ఏ.మహేందర్ తెలిపారు. అధికారుల ఉత్తర్వుల మేరకు గీసుగొండ మండలం ధర్మారం గ్రామంలో దుర్గామాత నిమజ్జనంలో భాగంగా డ్యూటీకి వస్తున్న క్రమంలో ధర్మారం గేటు వద్ద బోలిశెట్టి అనిల్ అనే వ్యక్తితో పాటు మరో ముగ్గురు వ్యక్తులు డ్యూటీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ తో వాగ్వాదానికి దిగి దాడి చేశారని,దానిపై హెడ్ కానిస్టేబుల్ బిక్షపతి ఫిర్యాదు మేరకు గీసుగొండ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మహేందర్ తెలిపారు.ప్రస్తుతం ఆ నలుగురు వ్యక్తులు పరారీలో ఉన్నారని సీఐ తెలిపారు.

# దేశ అభివృద్ధి కోసమే పని చేస్తున్న బిజేపి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , అక్టోబర్ 14, దేశ అభివృద్ధి కోసమే బిజేపి పార్టీ పని చేస్తుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఓరుగల్లు భద్రకాళి దేవస్థానంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఢిల్లీ నుంచి గల్లీ దాకా ఆ ధ్యాత్మిక శోభతో దేవాలయాలను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా మోడి సర్కార్ పని చేస్తుందని చెప్పారు.ఓరుగల్లు చారిత్రక దేవాలయలపై రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక శాఖ సుచనల మేరకు కావాల్సిన నిధులను కేంద్రం సమకూరుస్తుందని చెప్పారు. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 150 దేవాలయాలను పరిగణలోకి తీసుకున్నామని తెలిపారు. గత పాలనలో ఆలయాల్లో ప్రవేశాలకు నిబంధనలు ఉండేవని కానీ ఇప్పుడు ప్రతి ఒక్కరికి ఎలాంటి నిబంధన లేకుండా ఆలయ ప్రవేశాలు కల్పిస్తున్న ప్రభుత్వం మోడీ ప్రభుత్వమన్నారు. ఓరుగల్లు శ్రీ భద్రకాళి అమ్మ వారు అంటే నాకు మంచి నమ్మకమని చెప్పారు. కుల మతాలకు తేడా లేకుండా దేశంలో జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొంటున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరికి భక్తి భావన ఉంటే దేశ అభివృద్ధికి సమాజ ఎదుగుదలకు సంస్కృతి సంప్రదాయాలకు నెలవుగా దేశం తయారవుతుందన్నారు. దేశంలో ఉన్నటువంటి మారుమూల గ్రామాల్లో నుండి చంద్ర మండలం వరకు త్రివర్ణ పతాకం ఎగిరేసేంత శక్తి కేవలం నరేంద్ర మోడీ నాయకత్వంలో సాధ్యమైందన్నారు. ఓరుగల్లు కాకతీయ చారిత్రక ప్రదేశాలు ఇక్కడ ఉన్నటువంటి ఆధ్యాత్మిక దేవాలయాలపై కేంద్రం ఎప్పటి నుంచో దృష్టి సారించిందన్నారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడిదన్నారు.

శ్రీ భద్రకాళి అమ్మ వారికి ప్రత్యేక పూజులు చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి....





వరంగల్ నగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని సోమవారం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగపురం కిషన్రెడ్డి సందర్శించి శ్రీ భద్రకాళి అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన కేంద్ర మంత్రి కి ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి , ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణకుంభం ,మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆది శంకరాచార్యులను , వల్లభ గణపతిని దర్శించిన అనంతరం అమ్మ వారికి ప్రదక్షణ చేసి ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో మహా మండపంలో అర్చకులు , వేదపండితులు కిషన్ రెడ్డికి మహదాశీర్వచనం నిర్వహించి శేష వస్త్రములు , ప్రసాదములు అందచేశారు. ఈఓ, సిబ్బంది అమ్మ వారి చిత్ర పటాన్ని అందచేశారు. కార్యక్రమంలో రావు పద్మ, గంట రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మోదీ పాలన పై దేశ ప్రజల్లో విశ్వాసం

మొదటి పేజీ తరువాయి..

కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని కోరారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే సాధనంగా ఉండేలా కార్యాచరణ రూపొందించుకోవాలని పార్టీ శ్రేణులను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రతి నాయకుడు భాగస్వామ్యమై, అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా ప్రతి ఒక్కరూ మరో వందమందిని సభ్యుడిగా చేర్పించే విధంగా కృషి చేయాలని కోరారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భాజపా సభ్యత్వ నమోదు ఒక ఏడాది ఆలస్యం ప్రారంభమైందన్నారు. ఇప్పటివరకు 15లక్షల సభ్యత్వాలు వచ్చాయని,మరో రెండు నెలల పాటు సభ్యత్వం కొనసాగిస్తామని చెప్పారు.భారాస 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని, భారాస, కాంగ్రెస్ పార్టీల పాలన ఒకే విధంగా ఉందని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలేదు,కానీ హైదరాబాద్ లో ఇండ్లును కూల్చివేస్తున్నారని మండిపడ్డారు.గత ప్రభుత్వ పథకాలకు కాంగ్రెస్ పార్టీ పేర్లు మార్చి ఇచ్చిన ఆరు గ్యారెంటీ లో కేవలం ఒక ఉచిత బస్సు హామీ మాత్రం నేరవేర్చారని తెలిపారు.కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు వచ్చే పరిస్థితి లేదని,తెలంగాణ లో ప్రభుత్వ పాలన అస్తవ్యస్తంగా మారిందని,ఇచ్చిన హామీల అమలుకు నిధులు ఏలా సమకురుస్తారో స్పష్టత లేదని అన్నారు.మూసీ సుందరికరణ పేరిట లక్ష కోట్ల నిధులు కేటాయించాంరని, ఏవిధంగా ఖర్చు చేస్తారో ప్రణాళిక లేదని పేర్కొన్నారు.హర్యానాలో సంవత్సరం పాటు రైతు ఉద్యమం నడిపిన ఎన్నికల్లో భాజపాకు హర్యానా ప్రజలు పట్టంకట్టారని తెలిపారు.100 రోజుల భాజపా పాలనలో అనేక చారిత్రత్మక నిర్ణయాలు తీసుకుందని,కాంగ్రెస్ పార్టీకి జమ్ములో ఒక్క సీటు దక్కాలేదని,95శాతం ముస్లిలు ఉన్న చోట కుడా భాజపా ఓటింగ్ శాతం పెరిగిందన్నారు.మోదీ పాలన పై దేశ ప్రజలు విశ్వాసం చూపుతున్నారని,కాంగ్రెస్ పార్టీ లో గెలిచి సబితా ఇంద్రారెడ్డి కేసీఆర్ క్యాబినెట్ లో మంత్రిగా పని చేశారని ఆరోపించారు.రాజ్యాంగంకు తుట్లు పొడుస్తు కాంగ్రెస్,భారాస పాలన సాగిస్తోందని విమర్శించారు.పార్టీ ఫిరాయింపులు,తిట్టుకోవడం లో భారాస కాంగ్రెస్ పార్టీలు పోటీ పడుతున్నారని ఆరోపించారు. గ్రామస్థాయిలో భాజపాను బలోపేతం చేస్తామని ,కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు 420 హామీల అమలు పై పోరాటం చేస్తామని తెలిపారు.దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ తగ్గిందని, మహారాష్ట్ర, జార్ఖండ్ లో జరిగే ఎన్నికల్లో సత్తా చాటుతామని ధీమా వ్యక్తం



చేశారు.రహదారులు,మౌళిక సదుపాయాల కల్పన పై ప్రత్యేక దృష్టి సాధించామని అన్నారు.తెలంగాణలో 33 జిల్లాలో జాతీయ రహదారులను అనుసంధానం చేశామని,దేశంలో ఎక్కడా లేని విధంగా ట్రిపుల్ ఆర్ రింగ్ రోడ్డును తీసుకువచ్చామని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 400ఎకరాలను సమకూర్చితే మామునూర్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ వస్తుందని స్పష్టం చేశారు.రాజకీయాలను భ్రష్టు పట్టించే విధంగా నేతల మాటల దొరని ఉందని మండిపడ్డారు.రాష్ట్రంలోని ఆలయాలను అభివృద్ధి చేస్తామని ,హైదరాబాద్ లోని మల్కాజ్ గిరి లో ఆలయాన్ని ముస్లింలు ధ్వంసం చేయడం బాధాకరమని అన్నారు.సింగరేణిని ప్రైవేటికరణ చేయడం లేదని పేర్కొన్నారు. భారాస హయాంలో గనులను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించిందని, దేశంలోనే మొదటి సారిగా హైదరాబాద్ నుండి వరంగల్ కు సీసీ జాతీయ రహదారి నిర్మించామని పేర్కొన్నారు. ఆయుష్మన్ భారత్ పై నిధులు కొరత ఉంది వాస్తవమని,కేంద్ర ప్రభుత్వ నిధులతోనే వరంగల్ నగరంలో అభివృద్ధి జరిగిందని అన్నారు.రాష్ట్రంలో ఇదే విధంగా పాలన సాగిస్తే ఈ ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సభ్యత్వ సహా ప్రముఖ మాజీ శాసనసభ్యులు,క్రమశిక్షణ సంఘం చైర్మన్ మార్తనేని ధర్మారావు, గోలి మధుసూదన్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ శాసనసభ్యులు విజయరామారావు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్,ఆరూరి రమేష్, ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల అధ్యక్షులు, శాసనసభ్యులుగా పోటీ చేసిన అభ్యర్థులు, సభ్యత్వ ప్రముఖ్ లు , సహ ప్రముఖులు,రాష్ట్ర, జిల్లాల పదాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆక్టోబర్14,మేజర్ న్యూస్(సూర్య): ప్రజా వాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశిలించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్ లతో కలిసి కలెక్టర్ ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. ఏదైనా శాఖ పరమైన సమస్యలు ఉంటే వారికి కావలసిన సమాచారం గైడ్ చేయాలని సూచించారు. సోమవారం రెవెన్యూ శాఖకు సంబంధించి 22, పంచాయతీరాజ్3, ఎస్టీ





వెల్ఫేర్ 3, మున్సిపల్2, సివిల్ సప్లై 2, వైద్య ఆరోగ్యశాఖ 2, బ్యాంకింగ్ 2, ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం (46) దరఖాస్తులు ఈరోజు వచ్చాయని, పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక



అధికారి సుబ్బారావు, డిసిఓ వెంకటేశ్వర్లు, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, జడ్పీసీఈవో నర్మద, బీసీ వెల్ఫేర్ అధికారి నర్సింహస్వామి, ఏడి ల్యాండ్ సర్వే నరసింహమూర్తి, డిహెచ్ఓ మరియన్న,డిఏఓ విజయ నిర్మల, ఎల్డిఎం ఎస్ మూర్తి, వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, డిఎంసిఎస్ క్రిష్ణవేణి, డిఎస్ఓ ప్రేమ్ కుమార్,అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సంబధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్



గీసుగొండ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ మహానగర పాలకసంస్థ 16వ డివిజన్ పరిధిలోని జాన్ పాక లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మానయ్య గల్లీలో నూతనంగా ప్రారంభమైన సీసీ రోడ్డు నిర్మాణం నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కి సూచించారు.కార్యక్రమంలో జాన్ పాక గ్రామ బీ.ఆర్.యస్ పార్టీ నాయకులుఎండీ.ఆరిఫ్, గాడ్దుల.రాజు,బోనాల.రమేష్,రామ్ దేవ్, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.జి.టి పోస్ట్ సాధించిన లక్ష్మి ప్రియను సన్మానించిన కార్పొరేటర్



గీసుగొండ అక్టోబర్ 14 మేజర్ (సూర్య): వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని కీర్తి నగర్ కి చెందిన లక్ష్మిప్రియ ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాలలో ఎస్.జి.టి(సెకండరీ గ్రేడ్ టీచర్) పోస్ట్ సాధించడంతో ఆమెని స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కీర్తినగర్ బీ.ఆర్.యస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గోరుకంటి.లక్ష్మణ్ రావు,ప్రధాన కార్యదర్శి మెండు.కమలాకర్, మహిళా మండలధ్యక్షురాలు కొండ.రాధ, నాయ కులు ఎండి ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమస్యల వినతులు





స్వీకరించారు. సమస్య పరిష్కారానికి ప్రజలు అందచేసిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ప్రజావాణిలో ప్రజలు అందించిన సమస్యలు పరిష్కారం అయ్యేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ప్రజావాణిలోమొత్తం 36 వివిధ రకాల దరఖాస్తు లు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 20 సంవత్సరాల అపూర్వ కలయిక

### నేతాజీ గురుకుల విద్యాలయం

### ఖానాపురంలో ఎస్ఎస్సి 2003- 2004 బ్యాచ్

ఖానాపూరం అక్టోబర్ 14,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపురం మండలంలోని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నేతాజీ గురుకుల విద్యాలయం ఖా నాపురంలో చదువుకున్న ఎస్.ఎస్.సి 2003 – 2004 బ్యాచ్ 20 సంవత్సరాల అపూర్వ కలయిక పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం – 2024 తేదీ 13/10/2024 ఆదివారం రోజున ఘనంగా జరుపుకోవడం జరిగింది. గత 20 సంవత్సరాల చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గురువులు మాకు అందించిన విద్యాబుద్ధుల గురించి మిత్రులందరు చర్చించుకుంటూ ఆనం దంగా గడపడం జరిగింది. ఎవరికి ఏ కష్టం వచ్చినా మేమున్నామని మనోధైర్యాన్ని కల్పిస్తున్న మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు. అనంతరం మాకు విద్యను అందించిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చు. విద్య అని ధనాన్ని ఎవరు దొంగిలించలేరు. మనిషి జీవనశైలి సమాజంలో ఆరోగ్యం ఎక్కువగా మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి వివిధ అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన



నేతాజీ గురుకుల విద్యాలయం స్థాపకులు సుబ్బారావు ప్రస్తుతం ప్రధా నోపాధ్యాయులు నాయుడు ఉపాధ్యాయులు మోషయ్య రాములు 2003 – 2004 ఎస్.ఎస్.సి బ్యాచ్ మిత్రులు హిమబిందు పద్మావతి అరుణ శ్రీలత స్వాతి సంధ్య సృజన స్రవంతి మల్లికాంబ సుమలత నిరోష అనిత మంగమ్మ సరోజన రాధిక హేమ రాజమణి రాణి స్వప్న ముంతాజ్ అభేద సరిత రామకృష్ణ శివ నరేష్ మనోహర్ బాలరాజు దేవేందర్ సుధీర్ పరమేశ్వర్ రమేష్ సదానందం నగేష్ సంపత్ రాజు ఐలేష్ మోహనకృష్ణ శివరాం శివ కుమార్ శ్రీనివాస్ భరత్ సురేష్ అశోక్ రవి ఎజాస్ మదర్ భాస్కర్,రాజ్ కుమార్ ఎల్లస్వామి పాల్గొనడం జరిగింది.



## మృతుడి కుటుంబాలని పరామర్శ

### డీసీసీ అధికార ప్రతినిధి - తక్కల్లపల్లి రవీందర్ రావు



ఖానాపురం అక్టోబర్ 14,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపురం మండల లోని అశోకనగర్ గ్రామనికి చెందిన శీలం కొమురయ్య మరణించగా వారి మృతదేహంపై పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన మరియు గత రెండు రోజుల క్రితం మరణించిన ఇర్ప బిక్షొ,నూకల ఉప్పలయ్య కుటుంబలను కలిసి పరామర్శించిన డీసీసీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులుఎల్ది శ్రీనువాస్ గౌడ్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపని ఎస్సి సెల్ మండలం అధ్యక్షులు జాడి అచ్యుత్ అయోధ్యనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్నా, మాజి వార్డ్ మెొబార్ పానుగోటి ప్రవీణ్, ఎస్సి సెల్ గ్రామ అధ్యక్షులు జాడి వెంకటేష్ యూత్ అధ్యక్షులు కుస మునేందర్ బీసీ సెల్ అధ్యక్షులు ,కదూర్ సారయ్య బొంపెల్లి అనిల్,పెండ్లి రాజు బుర్ర మురళి అశోక్, దొడ్ల కిరణ్, మహేష్ కదూర్ సమ్మయ్య రసాల రమేష్, సిగరాబోయిన లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



గీసుగొండ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన ఉగ్గె లక్ష్మి ఇటీవల మృతి చెందారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ముద్దసాని



చెన్నారావుపేట అక్టోబర్ 14 (సూర్య మేజర్ న్యూస్): మృతురాలి కుటుంబాన్ని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి సోమవారం పరామర్శించారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన కంది వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి భర్త రాజిరెడ్డి, కుమారులు అశోక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కూతురు ఇందిర, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట జున్నుతుల మహేందర్ రెడ్డి, మట్ట బిక్షపతి, సొసైటీ సీఈఓ చిట్టె రవి, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు, నట్టల నివారణ మాత్రల పంపిణీ

### చెన్నారావుపేట మండల పశు వైద్యాధికారి జాటోతు మంజిలాల్



చెన్నారావుపేట అక్టోబర్ 14 (సూర్య మేజర్ న్యూస్): గేదెలు, ఆవులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, నట్టల నివారణ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు చెన్నారావుపేట మండల పశువైద్యాధికారి జాటోతు మంజిలాల్ తెలిపారు. నేడు మంగళవారం నుండి నవంబర్ 7వ తేదీ వరకు ఈ కార్యక్రమం గ్రామాలలో కొనసాగుతుందని తెలిపారు. నేడు 15న ఉప్పరపల్లి, జల్లి, ఖాదర్ పేట, 16న కోనాపురం, లింగగిరి, సూర్యాపేట తండా, 17న లింగాపురం, తోపనగడ్డ తండా, గొల్లభామ తండా, 18 న జీడిగడ్డ తండా, కంది గడ్డ తండా, గొల్లపల్లె, 19న కాల్ నాయక్ తండ, బాపునగర్, జోజిపేట నారాయణ తండా, 21న బాల్ నాయక్ తండ, శంకరం తండా, పాపయ్యపేట, 22 న మేగ్య తండా, పత్తి నాయక్ తండ, ధర్మ తండా, 23న దుబ్బ తండా, అమృతండా, 24న బూరుకుంట తండా, భోజేర్వు, 25న అమీనాబాద్, పుల్లయ్య బోడు తండా, 26న జల్లి తండా, ఎల్లాయగూడెం, 28న కంది గడ్డ తండా, చెరుకొమ్ము తండా, 29న అవుసుల తండా, 16 చింతల తండా, 30న బోడ మాణిక్యం తండా, నవంబర్ 1న తిమ్మరాయిని పహాడ్, 2న అక్కల్ చెడ, 4న ఈర్య తండ, 5, 7 వ తేదీన చెన్నారావుపేట గ్రామాలలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు నట్టల నివారణ మాత్రల పంపిణీ జరుగుతుందని ఈ అవకాశాన్ని గ్రామాల్లోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



### రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రలల్లో

## విక్రయించి మద్దత్ పొందాలి

### పిఎసిఎస్ చైర్మన్ పులిగిళ్ళ పూర్ణ చందర్

బచ్చన్నపేట అక్టోబర్ 14 (మేజర్ న్యూస్ సూర్య): రైతులు మధ్య దళారులను నమ్మి మోస పోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రలలో విక్రయించుకొని మద్దత్ దర పొందాలని బచ్చన్న పేట పిఎసిఎస్ చైర్మన్ పులిగిళ్ళ పూర్ణ చందర్ రైతులకు విజ్ఞప్తి చేసారు. మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి రాజేందర్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్టర్ వేణుగోపాల్ తో కలసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యం రూ. 2320, బీ గ్రేడ్ ధాన్యం రూ. 2300, సన్న వరి ధాన్యముకు బోనస్ తో కలిపి 2800 రేటును ప్రభుత్వం చెల్లిస్తుంధన్నారు.రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమములో సీఈవో బాలస్వామి,మాజీ సర్పంచ్ మేకల కవిత రాజు, డైరెక్టర్లు బెజడి సిద్ధులు, ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసారం శ్రీనివాస్ రెడ్డి, బైరగోని దామోదర్ ,స్థానిక రాజయ్య, బెజాడి నాగరాజు, ఉపేందర్ రెడ్డి ,సిద్ధారెడ్డి శ్రీను , రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఆర్డీఏ నిర్ణయం ఎల్ఐసి ఏజెంట్ కు కోలుకోలేని దెబ్బ

### లియాఫీ అధ్యక్షులు పబ్బా రాజ శ్రీనివాసరావు

### ఎల్ఐసి ఆఫీసు ముందు శాంతియుత ధర్నా

ఆత్మకూరు అక్టోబర్ 14, (సూర్య న్యూస్): ఐఆర్డీఏ నిర్ణయం వల్ల భారతీయ జీవిత బీమా సంస్థలో పనిచేస్తున్న ఏజెంట్ల పై కోలుకోలేని దెబ్బ పడిందని లియాఫీ యూనియన్ నాయకులు పబ్బా రాజ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం వరంగల్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ లో ఏజెంట్లకు తగ్గించిన కమిషన్, పాలసీదారుల కు పెంచిన ప్రీమియం పట్ల నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తూ మధ్యాహ్న భోజన వేళలో శాంతియుతంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్లకు తగ్గించిన కమిషన్ ను వెంటనే పెంచాలని, అదేవిధంగా పాలసీదారులకు పెంచిన ప్రీమియం ధరలు వెంటనే తగ్గించాలని , గరిష్ట వయోపరిమితి పెంచాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఎల్ఐసి ని నమ్ముకుని లక్షలాది మంది ఏజెంట్లు పనిచేస్తున్నారని వారి పట్ల ఐఆర్డీఏ నిర్ణయంతో ఏజెంట్ల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అదేవిధంగా ఐఆర్డిఏ తక్షనంగా ఏజెంట్లకు న్యాయం చేసే విధంగా చర్యలు



చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అశోక్, ముఖ్య నాయకులు రాజిరెడ్డి, రవీందర్రావు, యాకయ్య, కుమారస్వామి, శ్రీను, బిక్షపతి, సురేందర్, కోటేశ్వరరావు, రమేష్ ,శ్రావణ్ ,వెంకటేశ్వర్లు ఏజెంట్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

మహాదేవపూర్ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య:వరంగల్ దేశాయిపేటలోని మెయిన్ రోడ్డు వద్ద ఉన్న మహనీయుడు జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దండగులను గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ నేత డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం రాత్రి మద్యం మత్తులో కొంతమంది దుండగులు జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసి తలను పగలగొట్టారని ,విషయం తెలుసుకున్న వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ ధ్వసమైన పూలే విగ్రహాన్ని తెప్పించి నూతనంగా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ప్రతిష్టించారని అన్నారు .ఎలాంటి ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తకుండా కొత్త విగ్రహాన్ని ప్రతిష్టింపజేసిన వరంగల్ ఏసీపి ని, పోలీసులను బీసీ సంఘాల పక్షాన ప్రత్యేకత కృతజ్ఞతలు తెలియజేశారు.గతంలో రెండు సంవత్సరాల క్రితం ఇదే స్థలంలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కొంతమంది ధ్వంసం చేశారని అప్పటి సీఐ నిందితులను పట్టుకుంటామని హామీ ఇచ్చి విగ్రహానికి



మరమ్మతులు చేయించారని అన్నారు. కాని నిందితులను పట్టుకోవడంలో వారు విఫలమయ్యారని ఆరోపించారు. ఈ సంఘటనలో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని, మహనీయుల విగ్రహాలు ఉన్న అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీసు నిఘా ఏర్పాటు చేయాలని పంతకాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 14 (మేజర్ న్యూస్): ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి లతో కలసి దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజా దర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ






పరిష్కరించాలని పేర్కొన్నారు. వారం వారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ శాఖ 3పెన్షన్లు 4,ఇందిరమ్మ ఇళ్ల 2,ఇతర శాఖలకు సంబంధించినవి 2మొత్తం 11 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై శాఖలు, మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డిసిఓ సర్దార్ సింగ్, డిఈఓ పాణిని, డిపిఓ దేవ్ రాజ్, డిడబ్లుఓ శిరీష, డిసిఎస్ఓ షా ఫైజుల్ హుస్సేనీ, డిఎండిసి ఎస్ఓ రాం పతి, డిఏఓ సురేష్ కుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆక్టోబర్14,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలలు, మన ఊరు – మన బడి, పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే గుర్తించబడి కొనసాగుతున్న పాఠశాలల అభివృద్ధి పనులు,(438) అమ్మ ఆదర్శ పాఠశాలల, త్రాగు నీరు, సరఫరా, టాయిలెట్స్ , విద్యుత్ సరఫరా, మైనర్ రిపేర్స్ , బాలికలకు ప్రత్యేక టాయిలెట్స్, పనులు, (315) మన ఊరు – మన బడి, క్రింద కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం, పెయింటింగ్స్, గ్రీన్ చాక్ బోర్డు, టేబుల్స్, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి తదితర పనులలో పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలని, సంబంధిత పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్, టీజీ డబ్ల్యూఐసి, శాఖలను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠశాల అభివృద్ధి, అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి, పనులను పూర్తి చేసి విద్యార్థిని, విద్యార్థులకు హ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించడం కోసం కృషి చేస్తుందని అన్నారు.ఈ సమావేశంలో (ఇన్చార్జి) డిఈఓ శ్రీరాములు, ఈఈ పంచాయతీరాజ్, విద్యాసాగర్, ఈఈ ఆర్ అండ్ బి, భీమ్లా నాయక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, వీరభద్రం, ఈఈ టీజీ డబ్ల్యూఐసి, నరేందర్, సిపిఓ సుబ్బారావు, వెల్ఫేర్ ఆఫీసర్ వరలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమర్థవంతంగా చెత్త నిర్వహణ చేపట్టండి

### లాండ్రోమార్ట్ పోతన ట్రాన్స్ ఫర్ స్టేషన్ ను,ఐ సి సి సెంటర్‌ను పరిశీలించిన మేయర్,డి ఎం ఏ, కమీషనర్

వరంగల్ ప్రతినిధి అక్టోబర్14 మేజర్ న్యూస్(సూర్య): సమర్థవంతంగా చెత్త నిర్వహణ చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి,డి ఎం ఏ(డైరెక్టరేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్) విపి గౌతమ్ అన్నారు.సోమవారం నగర పరిధి పోతన నగర్ లో గల లాండ్రో మార్ట్ ట్రాన్స్ఫర్ స్టేషన్లను మేయర్,డిఎంఏ తో కలిసి బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే క్షేత్రస్థాయిలో జరిగే పనితీరును అధికారులను అడిగి తెలుసుకొని దిశా నిర్దేశం చేశారు.లాండ్రో మార్ట్ ను క్షేత్ర స్థాయి లో పరిశీలించిన మేయర్, డి ఎం ఎ యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ లాండ్రో మార్ట్ యందు రజక సంఘాలతో పాటు రజక సంఘానికి చెందిన స్వయం సహాయక మహిళ సభ్యులకు సుమారు 100 మందికి ఉపాధి కల్పించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.సెకండ్ ట్రాన్సర్ స్టేషన్ పని తీరును పరిశీలించి గృహాల నుండి సేకరించిన చెత్తను కంపాక్టర్ బిన్ లోకి పంపడంతో పాటు దశ ల వారిగా కొనసాగే తీరును పరిశీలించి పక్కాగా జరగడానికి పలు సూచనలు చేశారు.స్వచ్ఛ ఆటో ఓనర్ కం డ్రైవర్ లతో చెత్త సేకరణ తరలింపు పై ప్రతి రోజూ ఎంత పరిమాణం లో చెత్త సేకరిస్తున్నారు? తరలింపు పై జాగ్రత్తలు తీసుకుంటున్నార అని అడిగి తెలుకున్నారు.ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ (ఐ సి సి సి)ను పరిశీలించిన డి ఎం ఎ పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భం గా నిర్వాహకులు ఐసిసిసి పనితీరు ను వివరిస్తూ వేరియబుల్ మెసేజ్ డిస్ ప్లే, పెలికాన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్,జి ఐ ఎస్ డేటా సెంటర్ ఇన్స్పెక్షన్,కమాండ్ కంట్రోల్ సెంటర్, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఎన్విరాన్మెంటల్ సెన్సార్ సిస్టం పనితీరును వివరించారు.డి ఎం ఏ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కెమెరాలు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి ఏ సి టి ఎస్,ఎన్ఫోర్స్మెంట్ సిస్టమ్ ను పోలీసు లే మానిటరింగ్ చేయాలని ఇందుకోసం అట్టి సిస్టమ్ ను వారికి అప్పగించాలని డి ఎం ఏ కోరగా వారం లో అందజేస్తామని ఏజెన్సీ



నిర్వాహకులు తెలిపారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కోసం కేటాయించిన వాహనాలను వేరు చేయాలని వాహనం ట్రాన్స్ఫర్ స్టేషన్ కు గాని డంప్ యార్డ్ వెళ్లిన వాహనాలను బల్దియా అధికారులు ప్రతి రోజూ మానిటరింగ్ చేయాలని, వాహనాలకు సంబంధించిన సమాచారాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అందజేయాలని,జి డబ్ల్యు ఎం సి నుండి మానిటరింగ్ కోసం అధికారిని కేటాయించి మానిటరింగ్ సజావుగా సాగేలా చూడాలని డి ఎం ఏ అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఆర్ డి ఎం ఏ షాహీద్ మసూద్, అదనపు కమీషనర్ రాజేందర్ రెడ్డి, ఎస్ ఈ లు రాజయ్య, ప్రవీణ్ చంద్ర, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, హెచ్ ఓ రమేష్ ఇన్చార్జి సిపి రవీంద్ర రాడేఖర్, డిప్యూటీ కమిషనర్ లు కృష్ణారెడ్డి, రవీందర్, ప్రసన్న రాణి ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ ఈ ఈ మహేందర్ డి ఎం సి రజిత రాణి, రేణుక టీఎం సి రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణి దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 14 (మేజర్ న్యూస్): ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి లతొ కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు.





వారం వారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ శాఖ 3పెన్షన్లు 4,ఇందిరమ్మ ఇళ్ల 2,ఇతర శాఖలకు సంబంధించినవి 2మొత్తం 11 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై శాఖలు, మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డిసిఓ సర్దార్ సింగ్, డిఈఓ పాణిని, డిపిఓ దేవ్ రాజ్, డిడబ్లుఓ శిరీష, డిసిఎస్ఓ షా ఫైజుల్ హుస్సేనీ, డిఎండిసి ఎస్ఓ రాం పతి, డిఏఓ సురేష్ కుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



గణపురం అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు సోమవారం గణపురం వాస్తవ్యులు హైదరాబాదులో నివాసం ఉంటున్న హెచ్ఎండిఏ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవల్ల వనజ, గురువయ్య దంపతులు, అదేవిధంగా గణపురం మండల కేంద్రానికి చెందిన శామంతుల విజయలక్ష్మి, వీరన్న టీచర్ దంపతులు దాన బస్తాలను అందజేశారు. మొదట స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం దాన బస్తాల ను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## కొమ్మురిని కలిసిన జంగిటి విద్య నాథ్



బచ్చన్నపేట అక్టోబర్ 14 (మేజర్ న్యూస్ సూర్య): కాంగ్రెస్ పార్టీ జనగాం నియోజకవర్గ ఇన్చార్జి, డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగి టి విద్య నాథ్ కాంగ్రెస్ శ్రేణులతో కలసి జమ్మిపెట్టి దసరా శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ సందర్భంగా జనగామ మార్కెట్ కమిటికి నూతానంగా ఎన్నికైన శివరాజు యాదవ్ ను కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షములో శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రములో కొన్నే తాజా మాజీ సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు నాయకులు దిడ్డిగా రమేశ్,జ్యోతి భాస్కర్, పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులు



చిట్యాల, అక్టోబర్ 14 మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు నేటి యువత బుద్ధుడు చూపిన మార్గంలో పయనించాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రా జేందర్ అధ్యక్షతన భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ బౌద్ధ మతాన్ని స్వీకరించిన రోజును పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ మహా బోదిత బాబా సాహెబ్ అంబేద్కర్ మహానీయుల ఆశయాలను సిద్ధాంతాలను ముందుకు తీసుక రావడానికి నేటి యువత స్ఫూర్తిగా కొనసాగించాలని, బుద్ధుడు చూపిన మార్గంలో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనకం తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిలుకల రాయకొంరు నాయకులు దబ్బెట రవి, ముసాపురి నరేష్, గడ్డం సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## కవులు, కళాకారుల విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గా శ్రీనివాస్



చెన్నారావుపేట అక్టోబర్ 14 (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కవులు, కళాకారుల విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గా మండలంలోని బాపునగర్ గ్రామానికి చెందిన వనం శ్రీనివాస్ ను ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ నియామకపు పత్రాన్ని అందజేశారు. ఏప్రిల్ 1న 1983లో ఓ బాపునగర్ గ్రామంలో వనం శ్రీనివాస్ జన్మించాడు. వనం గౌరమ్మ, కొండయ్య తల్లిదండ్రులు నిరక్షరాస్యులు. 12 సంవత్సరాల వయ్సులోనే తండ్రిని కోల్పోయిన శ్రీనివాస్ అనారోగ్యానికి గురయ్యాడు.కొంతకాలం పాఠశాలకు వెళ్ళలేక పోయాడు.ఆ తరువాత 10 వ తరగతి ఫీజుకట్టి పాసయ్యాడు. ఇంటర్ లో మొదటి ర్యాంకు సాధించడంతోపాటు ఎన్ఎస్ఎస్ లో ఉత్తమ విద్యార్థి నాయకుడిగా కాకతీయ విశ్వవిద్యాలయంలో గుర్తింపు పొందాడు. డిగ్రీ కళాశాలలో జానపదగాయకునిగా ఎన్ఎస్ఎస్ లో ఎన్నో గుర్తింపులు పొందాడు. పీజీ విద్యార్థిగా ఉన్నప్పుడు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని నా తెలంగాణ నవయవ్వన లేడికూన అంటూ ఎన్నో కవితలు రాసి వర్ధమానకవి అనిపించుకున్నాడు. 2009 నుండి మొదలుకొని 2014 వరకు నర్సంపేట లోని ప్రజ్ఞ జూనియర్ కళాశాలలో పనిచేస్తూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేశారు.తల్లీ నా తెలంగాణ – ఆంధ్రొన్ని ఈన్నుంచి తరిమేయమన్నావు అంటూ ఎన్నో ఉద్యమ పాటలను రాశారు. తెలుగు అధ్యాపకుల సంఘం జిల్లా ప్రధనకార్యదర్శిగా పనిచేశాడు. ప్రొఫెసర్ జయశంకర్, కాళోజీ నారాయణరావు, గద్దర్ లను స్మరిస్తూ కూడా ఎన్నో పాటలను రాశాడు. అంతేకాక తెలంగాణ ఉద్యమ కారుల పరిస్థితులను వివరిస్తూ కూడా పాటలను రాశాడు. నా పనితనాన్ని గుర్తించి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కవులు, కళాకారుల విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గా నియమించినందుకు రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎంఆర్ ప్రక్రియపై ప్రణాళికలు సిద్ధం చేయండి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: సీఎంఆర్ ప్రక్రియపై ప్రణాళికలు సిద్ధం చేయాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సి ఎం ఆర్, ఖరీఫ్ దాన్యం కేటాయింపు, మిల్లులు ట్యాగింగ్, మార్కెట్ కమిటీ లైసెన్సులు తదితర అంశాలపై పౌర సరఫరాలు, మార్కెటింగ్, సహకార శాఖ, రైస్ మిల్లర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు సి ఎం ఆర్ లక్ష్యం 77.46 శాతం పూర్తి చేశామని, మిగిలిన లక్ష్యాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సి ఎం ఆర్ ప్రక్రియపై కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు మిల్లర్లు మార్కెట్ కమిటి లైసెన్స్ పొందాలని అన్నారు. దాన్యం కోనుగోలు గురించి మాట్లాడుతూ ట్యాగ్ చేయని కొనుగోలు కేంద్రాల నుండి దాన్యం స్వీకరించొద్దని, కేటాయించిన మేరకు మాత్రమే దాన్యం స్వీకరించాలని తెలిపారు. ధాన్యాన్ని వెంటనే అన్లోడ్ చేయడానికి తగినంత స్థలంతో పాటు దిగుమతి చేసేందుకు హమాలీలను ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, మార్కెటింగ్ డిఎం కనక శేఖర్, సహకార అధికారి వాలియా నాయక్, రైస్ మిల్లర్లు సంగం అధ్యక్షులు తిరుపతి, రైస్ మిల్లు యజమానులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రానికి చేరుకున్న సీఎం కప్ క్రీడా జ్యోతి




భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 14 మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రానికి చేరిన క్రీడాకారుల ర్యాలీని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కప్ గ్రామీణ ప్రాంత యువతకు అవగాహన కల్పించి, గ్రామీణ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనే విధంగా అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, క్రికెట్, ఫుట్ బాల్ అంశాలలో ఈనెల 21వ తేదీ నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని మన జిల్లాకు క్రీడల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అద్భుత అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు పరిపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని అన్నారు. జిల్లా నుండి ప్రపంచ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులు తయారు కావాలని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో మన రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. క్రీడలపై అవగాహన కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్టోబర్ 3 న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ప్రభుత్వపరంగా క్రీడాకారులకు ఒక బస్సును ఏర్పాటు చేసి అన్ని జిల్లాలలో అవగాహన కొసం తిరుగుతూ ఈ రోజు భూపాలపల్లి జిల్లా కేంద్రానికి సీఎం కప్ కాగడా ర్యాలీ రావడం జరిగిందని అన్నారు. ఈ నెల 21వ తేదీ నుండి గ్రామ మండల, జిల్లా




స్థాయిలో జరుగనున్న క్రీడా పోటీల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడా కారులను రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన వారికి సీఎం కప్ అందించడం జరుగుతుంది జిల్లాలోని క్రీడాకారులు సీఎం కప్ క్రీడల్లో పాల్గొనేందుకు సన్నద్ధమై గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు దేశ స్థాయి వరకు పెరిగే విధంగా సీఎం కప్ ద్వారా ప్రభుత్వపరంగా ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి జైపాల్ నాయక్, డిఎస్పీసంపత్ రావు, సిఐ నరేష్ కుమార్,నోడల్ అధికారి మధు, హకీంపేట స్పోరట్స్ అధికారి రతన్ కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ స్పోరట్స్ పరిపాలన అధికారి ఏ ఎన్ గోకుల్, ఖమ్మం అట్లెటిక్ అకాడమీ కోచ్ ఎం.డి గౌస్, పిఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఆర్జీలను సకాలంలో పరిష్కరించండి

**జిడబ్ల్యూఎంసీ కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**



వరంగల్ ప్రతినిధి అక్టోబర్14 మేజర్ న్యూస్(సూర్య): ప్రజావాణి ఆర్జీలను సకాలంలో పరిష్కరించాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం లో కమీషనర్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు.ధరఖాస్తుల పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నత అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్06, హెల్త్ సానిటేషన్05,ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)02,టౌన్ ప్లానింగ్39,మంచినీటి సరఫరా04 దరఖాస్తులు వచ్చాయి.మొత్తం వచ్చిన దరఖాస్తుల సంఖ్య 56.ఈ సందర్భంగా కమిషనర్ ఇప్పటివరకు నిర్వహించిన అన్ని విభాగాల ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం,పెండింగ్ లపై సమీక్షించి ఆయా శాఖలు పెండింగ్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి,ఎస్ ఈ లు ప్రవీణ్,చంద్ర రాజయ్య,సి ఎం హెచ్ ఓ డా. రాజిరెడ్డి,సి హెచ్ ఓ. రాజేశ్, హెచ్ ఓ రమేష్,డి ఎఫ్ ఓ శంకర్ లింగం,టి పి ఆర్ ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్,ఇన్చార్జి సి పి రవీంద్ర,డిప్యూటీ కమిషనర్ లు కృష్ణా రెడ్డి,ప్రసన్న రాణి,టి ఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# చెత్త నిర్వహణ సరిగా ఉండాలి

**మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ డైరెక్టర్ విపి.గౌతమ్**

జనగాం అర్బన్ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య)మున్సిపాలిటీలలో చెత్త నిర్వహణ సరిగా ఉండాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ విపి.గౌతమ్ అన్నారు.సోమవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్,డైరెక్టర్ వి.పి గౌతమ్ అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి పట్టణంలోని





డంపింగ్ యార్డ్,డి.ఆర్.సి సెంటర్, రంగప్ప చెరువు, రెండు పడక గదులను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా సి.డి.ఎం.ఎ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ ని ముందుగా పరిశీలించి చెత్త నిర్వహణ సరిగా ఉండాలని,సేకరించిన చెత్తని ఎప్పటికప్పుడు బయో మైనింగ్ ప్రక్రియ పూర్తి చేసి దానిని తరలించాలన్నారు.డి.ఆర్.సి సెంటర్ గురించి మాట్లాడుతూ పేరుకుపోయిన పొడి చెత్త ను త్వరగా తరలించాలన్నారు.వర్మీ కంపోస్టు షెడ్



లోనే ఎరువు ను తయారు చేయాలన్నారు .రంగప్ప చెరువు ని సందర్శించి చెరువు అభివృద్ధి కై చేపట్టాలిసిన పనులకు సంబందించి ప్రతిపాదనలను పంపించాలన్నారు.చివరగా చాకలి ఐలమ్మ నగర్, మూడవ విడత ఇందిరమ్మ డబల్ బెడ్ రూమ్ కాలనీలో నిర్మిస్తున్న రెండు పడకల గదులను పరిశీలించి ,నిధులకు కొరత లేదని,ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను సి.డి.ఎం.ఏ ఆదేశించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ జమున,కమిషనర్ వెంకటేశ్వర్లు,ఫ్లోర్ లీడర్ కళ్యాణి, సంబందించిత ఇంజనీరింగ్ అధికారులు,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

### రైతులు, వ్యాపారులు మార్కెట్ ను సద్వినియోగం చేసుకోవాలి

### గత ప్రభుత్వ హయాంలో మిల్లర్ల వద్ద కమిషన్లు వసూలు చేశారు

### మొదటి నుంచి కాంగ్రెస్ జెండాను మోసిన వారికే ప్రాధాన్యత

### స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్,అక్టోబర్14, మేజర్ న్యూస్(సూర్య):రైతులు,వ్యాపారులు వ్యవసాయ మార్కెట్ యార్డులో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్యలతో పాటు డైరెక్టర్లు మాచర్ల కుమారస్వామి,నీల వెంకటేశ్వర్లు, మారపాక వసంత్,బాస్కుల కిరణ్,ఎండి ఆయూషాబేగం, ఇల్లందుల బాబు,పేరాల సుధాకర్,భూక్య సురేష్,మాదిరెడ్డి యస్వంత్ రెడ్డి, వెల్మజాల రాంరెడ్డి,గోలి శ్రీనివాస్ లు ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఎమ్మెల్యే వారిని శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానించి వారిని అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. నూతనంగా ఏర్పడిన మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల అభివృద్ధికి కృషి చేయాలన్ని, రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడే వారికి రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు



ఉంటుందని స్పష్టం చేశారు. మరో 2 రోజుల్లో ఇందిరమ్మ కమిటీలు వేసుకోబోతున్నామని పేర్కొన్నారు. ఈ కమిటీల్లో కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే పాతవారికి, కొత్తవారికి సమన్యాయం చేసే విధంగా ఇందిరమ్మ కమిటీలు ఉండబోతున్నాయని తెలియజేశారు. రానున్న రోజుల్లో పదవుల్లో, అభివృద్ధి పనుల్లో, ప్రభుత్వ పథకాల్లో మొదటి నుండి కాంగ్రెస్ జెండాను మోసిన వారికే న్యాయం జరుగుతుందన్నారు. అభివృద్ధి పథకాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు ఇస్తున్నారని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం గడిచిన 15 ఏళ్లలో అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను పార్టీ మారనన్నారు. నిలిచిపోయిన ఎన్నో అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్లేందుకు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నానని అన్నారు. కేంద్ర రాష్ట్ర కమిటీలు పార్టీలోకి రావాలని తనను ఆహ్వానించడం జరిగిందన్నారు. ఏఐసీసీ, పీసీసీ ఆహ్వానం మేరకు పార్టీలోకి వచ్చానని తెలియజేశారు. పైరవీలు, లాబీలు చేసే వారికి తన దగ్గర అవకాశాలు రావని, ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల అభివృద్ధి కృషి చేస్తున్న వారికి అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి స్పష్టమైన ఎజెండాతో ముందుకు వెళుతున్నానని, ప్రతి గ్రామంలో కడియం శ్రీహరి మార్క్ కనిపిస్తుందన్నారు. త్వరలో నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులు వస్తాయని, టెండర్లు పిలిచి అగ్రిమెంట్లు చేసుకొని పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. రైతులు, వ్యాపారులు మార్కెట్ లో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులను వ్యాపారులను ఇబ్బంది పెడితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైస్ మిల్లర్లు రైతుల దగ్గర ముక్కు పిండి వసూల్ చేశారన్నారు. మిల్లర్ల దగ్గర కమీషన్లు వసూలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని రైతు రుణమాఫీ చేసి నిజమైన ప్రజా పాలన చూపించింది కాంగ్రెస్ సర్కార్ మాత్రమే అని అన్నారు. ప్రజలకు నీతివంతమైన, నిజాయితీతో కూడిన సేవలు అందించడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న,మండలాధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి, మార్కెట్ సెక్రెటరీ జన్ను భాస్కర్,మాజీ ఎంపీపీలు గన్ను నర్సింహులు,పురుమాని రజాక్ యాదవ్,రైతు కోఆర్డినేటర్ రాపోలు మధుసూదన్ రెడ్డి, జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,తెల్లాకుల రామకృష్ణ, సింగపురం వెంకటయ్య,చాడా రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





వరంగల్ ప్రతినిధి అక్టోబర్14 మేజర్ న్యూస్(సూర్య): ప్రజావాణి లో ప్రజల నుండి వస్తున్న దరఖాస్తుల ను పరిశీలించి వేంటనే వారి సమస్యల ను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లోజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, ఆర్డిఓ కృష్ణవేణి , జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డిఆర్డిఓ పిడి కౌసల్య దేవి పాల్గొన్నారు.ప్రజల నుండి వస్తున్న దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 58 దరఖాస్తులురాగా, వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలన్నారు.పరిష్కరించేందుకు వీలుగాని దరఖాస్తులను సంబంధిత దరఖాస్తుదారులకు వివరించే ప్రయత్నం చేయాల్సిందిగా జిల్లా అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ మొదటి వారం లోగా కాటన్, ప్యాడి కొనుగోలు కేంద్రాల ను ప్రారంభించుట ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రారంభించుటకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గతంలో కంటే ఈ



సారి రెండు రకాల ధాన్యాలను కొనుగోలు చేసేందుకు వేరు వేరు కౌంటర్లు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రజా వాణిలో వివిధ సమస్యల పై వచ్చిన దరఖాస్తులలో ఎక్కువగా రెవెన్యూ శాఖ కి సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని, మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి.వాటిని పరిష్కరిం చేందుకు సంబంధిత శాఖలకు అదేశిం చడమైనదని కలెక్టర్ తెలిపారు.

### మహిళ క్యాంటిన్ కు ప్రణాళిక సిద్దం చేయాలి

ఎంజీఎం, సి కేయం,ఏనుమాముల మార్కెట్ యార్డులలో ఇంద్ర మహిళా క్యాంటీన్ ఏర్పాటుకి లీడ్ బ్యాంక్ మేనేజర్, జి .యం ఇండస్ట్రీస్, డిఆర్డిఓ పిడి గార్లబ్ సమన్వయం తో మహిళా సంఘాలకు చేయూత నిచ్చేదిశగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.

### కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన రైతు

ప్రజావాణి వేదికగా భానోత్ వీరన్న, నెక్కొండ మండలందరఖాస్తుదారుడు నుండి ధరణి కరెక్షన్ నిమిత్తం దరఖాస్తు రాగా, పరిష్కరించేందుకు ధరణి ఆపరేటర్ చక్రధరకి పురమాయించగా వారు వెంటనే పరిష్కరించడం జరిగింది. అందుకు దరఖాస్తుదారుడు జిల్లా కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఖిలావరంగల్, వరంగల్ తాసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్,కలెక్టరేట్ సూపర్డెంట్ రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ,సంబంధిత శాఖల జిల్లా అధికారులతో తదితరులు పాల్గొన్నారు

# వేరుశనగ పంటపై శిక్షణ కార్యక్రమం

వరంగల్ ప్రతినిధి అక్టోబర్14 మేజర్ న్యూస్(సూర్య): యాసంగి సీజన్ పంటల సాగు పై రైతులకు అవగాహన కల్పించడం వలన అధిక దిగుబడులు పొందవచ్చు అని శాస్త్రవేత్తలు సూచించారు.సోమవారం కృషి విజ్ఞాన కేంద్రం లో సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శనలో భాగంగా యాసంగిలో సాగుచేసే వేరుశనగ పంటలో వచ్చు చీడపీడల పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న మాట్లాడుతూ రైతులు నూనె గింజ పంటలలో సుస్థిరతను సాధించడానికి నూనె గింజ పంటలను సాగు చేయాలని సూచించారు. తెలంగాణలో సుమారుగా 1.6 నుండి 1.7 లక్షల హెక్టాలలో ఈ నూనె గింజ పంట సాగవుతుందని, ఈ పంటను





యాసంగిలో ఉత్తర తెలంగాణలో అక్టోబర్ రెండవ పక్షంలోపు,దక్షిణ తెలంగాణలో సెప్టెంబర్ మొదటి పక్షం నుండి నవంబర్ రెండవ పక్షం వరకు విత్తుకోవచ్చునని తెలిపారు.ఒక ఎకరానికి 80 కిలోల విత్తనం అవసరం అవుతుందని, రైతులు విత్తుకునేటప్పుడు నేల ద్వారా వ్యాపించే తెగుళ్లను అరికట్టడానికి కిలో విత్తనానికి ఒక గ్రాము టేబ్యూకొనసోల్ లేదా మూడు గ్రాముల మ్యాంకోజెబ్ ను విత్తనానిక్ పట్టించాలని సూచించారు.డా. రాజు సస్య రక్షణ శాస్త్రవేత్త విత్తుకునే పద్ధతి, ఎరువుల యాజమాన్యం, కలుపు నివారణ, విత్తన మోతాదు, వివిధ రకాల చీడ పీడలు, వాటి నివారణ చర్యలపై శిక్షణను నిర్వహించారు.డాక్టర్ సౌమ్య ఆధ్వర్యంలో రైతులందరికి టీసీజీస్ 1694 అనే విత్తనాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సాయికిరణ్, గణేష్, శశాంక్ , యంగ్ ప్రొఫెషనల్,హర్ష,సాయి చంద్,రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు 'మౌంట్ పథల్స్'

# పర్వతాలను అధిరోహించడం గర్వకారణం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లాకు చెందిన విద్యార్థులు 'మౌంట్ పథల్స్' పర్వతాలను అధిరోహించడం గర్వకా రణంమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.పర్వతారోహకులను ఆయన అభినందించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశం మందిరం లోహిమాచల్ ప్రదేశ్ మనాలి లోని 14600 ఫీట్స్ (4250 మీటర్స్ ) ఎత్తు కలిగిన మౌంట్ పథల్స్ పర్వతాలను అధిరోహించిన జిల్లాకు చెందిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్/రాహుల్ శర్మ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థులను అభినందించారు.. జిల్లాకి చెందిన కే. విశాల్, ఎం లక్కీ, పి. సీతారాం చారి అనే ముగ్గురు విద్యార్థులు 'ఎస్ ఫర్ లైఫ్ సే నో టు డ్రగ్స్' అనే థీమ్ తో పర్వతాన్ని అధిరోహించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ,యువత



ఎప్పటికప్పుడు నైపుణ్యాలను పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి జైపాల్ నాయక్ ఖేలో ఇండియా సెంటర్ కోచ్ శ్రీనివాస్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవర్తన మార్చుకోకపోతే చర్యలు తప్పవు

### అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు

### వావిలాల కిషోర్ కుమార్

ఏటూరు నాగారం. అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: మలుగు జిల్లా బీఆర్ ఎస్ అధ్యక్షులు లక్ష్మణ్ బాబు మీద రాజకీయ బురదచల్లే నీచపు అలవాటు మార్చుకోవాలి అంబేద్కర్ యువజన సంఘం ఏటూరునాగారం మండల అధ్యక్షులు మాట్లాడుతూ కొందరు పాత్రికేయులుగా మరియు కుల సంఘాల నాయకుడిలా రాజకీయ నాయకులకు తొత్తులా వ్యవహారిస్తూ వాళ్ళు వేసే బిస్కెట్లకు అలవాటు పడి బీ ఆర్ ఎస్ ములుగు జిల్లా అధక్షులపై అనుచిత వాక్యాలు చేయడం సరికాదు అని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వావిలాల కిషోర్ కుమార్ అన్నారు గతంలో ఏటూరునాగారం అభివృద్ధి కోసం సౌకర్యల కోసం, మందిర నిర్మాణాల కోసం ప్రతీ పేదవాడి కష్టంలోఎల్లవేళలా అందుబాటులో ఉండే గొప్ప వ్యక్తి అటువంటి వ్యక్తి ని కులాల మతాల మధ్య ఉద్దేశపూర్వకంగా రెచ్చకోట్టే విదంగా వ్యవహారిస్తున్నాడని తప్పుడు వాక్యాలు చేయడం సరికాదు అని అన్నారు గతం లో కూడా ఏటూరునాగారం గ్రామ పంచాయితీ ముందు అంబేద్కర్ గారి విగ్రహం కూడా బాబు గారి కుటుంబ



సభ్యులచే నిర్మించబడింది అనే విష యాన్నీ మర్చిపోయి మాట్లాడుతున్న వారు గతాన్ని గుర్తుతెచ్చుకుని మా ట్లాడాలి అని అన్నారు.మీ వ్యక్తి గత కోరికల కోసం అనుచిత వాక్యలు చేస్తే తగిన గుణపాఠం చెప్పక తప్పదు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణం కోసం ఏ దళిత సంఘాల నాయకులతో సంప్రదించకుండా మీ వ్యక్తిగత ఆలోచనని గ్రామ ప్రజలమీద రుద్దడంమా నుకోవాలి.గ్రామానికి దేవుళ్ళతో పాటు మనకు అన్ని హక్కులు కల్పించిన ప్రపంచం మెచ్చిన మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం అవసరమే మేము విగ్రహ ప్రతిష్ఠ కోసం సహకరిస్తాం కానీ ఇంత గొప్ప విషయాన్ని రాజకీయం చేయడంసారి కాదని ఇలాంటివి మళ్ళీ చేస్తే తగిన హిచర్యలు తప్పవు అని అంబేద్కర్ యువజన సంఘం ఏటూరు నాగారం మండల అధ్యక్షులు వావిలాల కిషోర్ కుమార్ హెచ్చరించారు.



## వర్గీకరణ ను కమిటీల పేరుతో

# కాలయాపన చేయవద్దు

### మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలి

### రాష్ట్ర స్థాయి కార్పొరేషన్‌లలో మాదిగ జర్నలిస్ట్‌లకు ప్రాధాన్యత కల్పించాలి

### తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం స్టేట్ కమిటీ సభ్యులు పెండ్యాల సుమన్

పరకాల, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య), వర్గీకరణ ను కమటీ ల పేరుతో కాలయాపన చేయవద్దని, మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ స్టేట్ కమిటీ సభ్యులు పెం డ్యాల సుమన్ డిమాండ్ చేశారు. సోమవారం పరకాలలో తెలం గాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా కార్యదర్శి కొడపాక భాస్కర్ అధ్య క్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండ్యాల సుమన్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విధంగా వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కమిటీల పేరుతో కాలయాపన చేస్తే ఊరుకోమన్నారు. మాదిగ వర్గానికి ఒక మంత్రి పదవి తక్షణమే ఇవ్వాలని, రాష్ట్ర స్థాయి కార్పొరేషన్‌లలో మాదిగ జర్నలిస్ట్ లకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మడికొండ పవన్, ఒంటేరు రవి చంద్ర పట్టణ నాయకులు బొచ్చు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

### అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

జనగామ అర్బన్, అక్టోబర్14, మేజర్ న్యూస్: ప్రజల అందించిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తెలిపారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయం మీటింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 17 దరఖాస్తులను స్వీకరించారు.జనగామ మున్సిపల్ పరిధిలోని సాయి నగర్ కు చెందిన అల్ల అనిత తాను ఒంటరిగా జీవిస్తున్నానని, అంత్యోదయ కార్డు మంజూరు చేయాలని దరఖాస్తు అందించారు.అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ కి చెందిన నర్సోజి తన దరఖాస్తు అందిస్తూ, నిరుపేద కుటుంబానికి చెందిన వాడినని తనకు తెల్ల కార్డు మంజూరు చేయాలని, పెన్షన్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు గిర్నిగడ్డకు చెందిన నిరుపేదలు ఆర్. కోటేశ్వర్, ఆర్. భాస్కర్ లు తాము రేకుల ఇంటిలో నివసిస్తున్నామని, ఇంటిపైన చింత చెట్టు కొమ్మలు ఉండటంతో కోతులు ఇబ్బందికి గురి చేస్తున్నాయని, తమ సమస్యను పరిష్కరించాల్సిందిగా దరఖాస్తు అందించారు.పట్టణంలోని మున్సిపల్ రోడ్డులో నివసిస్తున్న దివ్యాంగుడు పత్తిపాక దినేష్ తనకు 45 శాతం వికలాంగత్వంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని జీవనోపాధికి పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు ఇచ్చారు.అలాగే సాయి నగర్ కి చెందిన ఒంటరి మహిళ బండి లక్ష్మి తాను దరఖాస్తు అందిస్తూ తనకు భర్త లేకపోవడంతో ఒంటరిగా జీవిస్తున్నానని



పెన్షన్ మంజూరుకు దరఖాస్తు చేసుకున్నారు.కుక్కల బెడద ఎక్కువగా ఉందని చర్యలు తీసుకోవాలంటూ పలువురు దరఖాస్తులు అందించారు.ప్రజల నుండి వచ్చిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు జారీ చేస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ డే లో జడ్పీ సీఈవో సరిత, డి ఆర్ డి ఓ వసంత, జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల పిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 14 మేజర్ న్యూస్: పోలీసులు సత్వరం ప్రజల సమస్యలు పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 12 మంది ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబధిత ఎస్ఐ సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్య స్థితిని పరిష్కారానికి సూచన చేశారు ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



## జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం

హనుమకొండ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని 52 ధరకాస్తులు వచ్చాయని జిల్లా అదనపు కలెక్టర్ ఏ వెంకటరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ తెలిపారు. అనంతరం సమస్యల పరిష్కారం కోసం ఆయా శాఖల అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి పరామర్శ



చెన్నారావుపేట అక్టోబర్ 14 (సూర్య మేజర్ న్యూస్): ఇటీవల మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మేడిపెల్లి రమేష్ అనారోగ్య రీత్యా అకాలమరణం చెందాడు. సోమవారం రోజున దశదిన కార్యక్రమం సందర్భంగా గ్రామ ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ దారులు అతని చిత్ర పటం వద్ద పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రూప్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ రమేష్ మృతి మమ్మల్ని ఎంతగానో బాధించిందని ఈ సందర్భంగా రమేష్ గతంలో నీరటిగా గ్రామానికి ఎన్నో సేవలు అందించాడన్నారు. రమేష్ చనిపోవడం గ్రామానికి తీరని లోటని, నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ దారులు బొమ్మెర సతీష్, చిలపాక బన్ని , మెడిపల్లి రాజు, బోగి వెంకన్న, బత్తుల కొమ్మాలు, మెడిపల్లి సంపత్, కార్తీక్, ముడుసు ఎల్లయ్య, ముడుసు రాజు, ఎల్లయ్య, నర్సమ్మ ,లత, కుటుంబ సభ్యులు భారతమ్మ, కల్పన, వినోద్, నగేష్, మమత, రేణుక, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లులకు కేరాఫ్ పరకాల లైబ్రరీ


### దుర్గంధం వెదజల్లుతున్న పట్టించుకోని లైబ్రేరియన్

### వైరస్ వ్యాధులు వస్తాయని

### భయాందోళనకు గురవుతున్న పాఠకులు



పరకాల, అక్టోబర్ 14, మేజర్ న్యూస్: పిల్లులకు కేరాఫ్ పరకాల శాఖ గ్రంథాలయం. పిల్లులకు అవాసంగా మారి అక్కడ వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పాఠకులకు దిన దిన గండంగా పరిస్థితి దాపురించింది. రోజు భయాందోళనకు గురి అవుతూ ప్రిపేర్ అవుతున్నామని పాఠకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ రోజు గ్రంథ పాలకుడు రాజేంద్రప్రసాద్ కు చెప్పిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ అభ్యర్థుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని అభ్యర్థులు వాపోతున్నారు. గ్రంథ పాలకుడు వచ్చేదే వారానికి రెండు రోజులు అందులో ఆయారం గాయారం అన్నట్టు ఉంటది ఆయన వ్యవహారం. ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్ స్పందించి పరకాల లైబ్రరీలో సమస్యలు పరిష్కరించాలని పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పాఠకులు కోరారు.



# అంతా కాంగ్రెస్ వర్గమే..!

### అభివృద్ధి చెయ్యండి..వర్గాలు కాదు
### వర్గాలు సృష్టిస్తే బిఆర్ఎస్ పార్టీకే లాభం
### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి- భీమగాని సౌజన్య

గీసుగొండ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీలో వర్గాలు లేవని అంతా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలేనని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య అన్నారు.ధర్మారంలో బతుకమ్మ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల రగడపై మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగింది.సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య మాట్లాడారు. మండలంలో వర్గాలను ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను అయోమయానికి గురి చేయడమేనని అన్నారు. మంత్రి వర్గాలపై కాకుండా ప్రజా సమస్యలపై కృషి చేయాలని కోరారు.ధర్మారంలో ఫ్లెక్సీల చిచ్చులో మంత్రి కొండా సురేఖ గీసుగొండ పోలీస్ స్టేషన్ కు వచ్చి కొట్టిన వారికి సపోర్ట్ చేయడం సరైంది కాదని అన్నారు.ఇదే విషయంపై గతంలో కార్యకర్తలపై కేసులు అయ్యాయని అప్పుడు మంత్రి స్పందించలేదని అన్నారు.మండలాన్ని అభివృద్ధి చెయ్యండి కానీ భ్రష్టు పట్టించే పనులు చెయ్యొద్దని అన్నారు.వర్గాలు ఏర్పాటు చేస్తే రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం అయ్యే అవకాశం వుందని



అన్నారు.గతంలో మీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశామని గుర్తు చేశారు.పరకాలలో రేవూరి కి టిక్కెట్ రావడంతో వారి గెలుపుకోసం కష్టపడి వారిని గెలిపించుకున్నామని అన్నారు.రేవూరి ఎమ్మెల్యే గా రావడంతో ప్రతి కార్యకర్త ధైర్యంగా వారి పనులు చేసుకుంటున్నారని అన్నారు. కొట్టినవారు ,గాయ పడినవారు కాంగ్రెస్ కార్యకర్తలేనని,పార్టీ అధిష్ఠానం ఇది గమనించి సమన్వయం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల అధికార ప్రతినిధి చాడ కొమురా రెడ్డి, జిల్లానాయకులు వీరగోని రాజ్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి కూసం రమేష్,మండల నాయకులు మరెడ్డి,యుత్ అధ్యక్షుడు రుద్ర ప్రసాద్,మధాసి రాంబాబు,గోపాల్ , పతిపాక రవీందర్,డివిజన్ నాయకులు దూపాకి సంతోష్,కేదాసీ మోహన్,దశారపు సారయ్య,మాజీ సర్పంచులు కవిత,బాబు,గోనె మల్లారెడ్డి,కుమారస్వామి,కునమల్ల అనిల్ , వంచనగిరి మాజీ ఎంపిటిసి సారంగం తదితరులు పాల్గొన్నారు.




## ప్రొఫెసర్ సాయి బాబా మరణం సమాజానికి తీరని లోటు

### సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి పట్టణంలో భగత్ సింగ్ కాలనీలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ పట్టణ కమిటీ కార్యాలయంలో ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిచారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా మరణం సమాజానికి తీరని లోటు అని ,చెయ్యని తప్పుకు పది సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి నిర్దోషిగా రిలీజ్ అయ్యారని అన్నారు. రిలీజ్ అయిన ఏడు నెలలకు అనారోగ్యంతో మృతి చెందారని అన్నారు. సాయిబాబా ఆదివాసులు,దళితులు,విద్యార్థులు రైతులు కార్మికుల పక్షన అనేక పోరాటాల నిర్వహించిన వ్యక్తి అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ లో జన్మించి తెలంగాణ రాష్ట్రం కోసం ఢిల్లీలో విద్యార్థులతో అనేక ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. ప్రొఫెసర్ సాయిబాబా ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ నాయకులు పీక రవి,బుపెల్లి రామచేందేర్, ఇద భాస్కర్,రమేష్ చారి,రాజు, ఓర్స్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## యువత మత్తు పదర్ధాలకు దూరంగా ఉండాలి

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్14,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ సీఐ వేణు ఆదేశాల మేరకు ఏఎస్సై రాజమౌళి ఆధ్వ ర్యంలో మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఎవరైనా గంజాయి విక్రయించినా, రవాణా చేసిన పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటి వల్ల తమ విలువైన జీవితాలు నాశనం అవుతాయని అన్నారు.పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.పేకాట నేరమని ఎక్కడైనా ఎవరైనా పేకాట ఆడినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీవరంగల్ పార్లమెంటరి కో కన్వీనర్ ఇనుగాల యుగేందర్ రెడ్డి,గణేష్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవీందర్,సంజీవ్, ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.



## ధర్మారంలో పోలీస్ పికెటింగ్

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
### గీసుగొండ సిఐ ఏ.మహేందర్

గీసుగొండ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని 16వ డివిజన్ ధర్మారం గ్రామంలో పోలీస్ పికెటింగ్ కొనసాగుతుందని గీసుగొండ సీఐ మహేందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ధర్మారం గ్రామంలో ఫ్లెక్సీ ఏర్పాటులో ఘర్షణ పడిన ఇరువురి పై కేసులు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.గ్రామంలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన,అర్ధరాత్రి రోడ్లపై తిరిగిన,న్యూసెన్స్ చేసిన కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. గీసుగొండ ఎస్.ఐ కె.కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీలో పలువురు చేరిక



రఘునాథపల్లి అక్టోబర్ 14 మేజర్ న్యూస్ సూర్య:-మండలంలోని కంచనపల్లి గ్రామం నుండి పలువురు సిపిఐ పార్టీలో చేరారు. సోమవారం జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి ఆధ్వర్యంలో కంచనపల్లికి చెందిన పసుల దానియల్, రత్న, నాలుకలపల్లి దాలిద్, శాంత, కందుకూరి మల్లేష్, సుమలత, గొంగళ్ల వెంకటయ్య, అన్నమ్మ, సుద్దాల యాదగిరి, రాధ తదితరులు పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ అనేక పోరాటాలు చేస్తూ కార్మిక, కర్షక పక్షపాతిగా, పేదల పెన్నిధిగా ఉన్నదని అన్నారు. ఎర్రజెండా ఉనికిని పెంచడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, మండల కార్యదర్శి కావటి యాదగిరి, మండల నాయకులు గందె వెంకటేశ్వర్లు, జెనిగల ఆంజనేయులు, చాడ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోయిన పొలాలకు ఎకరాకు 50 వేలు నష్టపరిహారం అందించాలి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి

గోవిందరావుపేట, అక్టోబర్ 14 (మేజర్ న్యూస్ సూర్య) : గోవిందరావుపేట మండలంలోని లక్నవరం చెరువు కింద శ్రీరామ్ పతి కాలువ చివరి ఆయకట్టు కింద సాగుతున్న పంట పొలాలు ఎండిపోయాయని ఎండిపోయిన పంట పొలాలకు 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఎండిపోయిన పంట పొలాలను పార్టీ సభ్యులు పలు రైతులతో కలిసి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీరామ్ పతి కాలువ కింద దాదాపు 150 ఎండిపోయిందని ఈ రోజున తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎండిపోయిన పంటలను రైతులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. శ్రీరామ్ పతి కాలువ నీరు చివరి ఆయకట్టు నీరు అందలేదని చివరి ఆయకట్టుకు నీరు అందక ముందే కాల్వ గండి పడి రైతుల పొలాలు ఎండిపోతున్నాయి అన్నారు. శ్రీరాం పతి కాలువ నుండి అక్రమంగా 250 మోటార్లతో అక్రమ సాగు చేయడం వల్ల వాస్తవ ఆయకట్టుకు రైతులకు నీరు



అందడం లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో కాలువలకు మరమ్మత్తుల కోసమైనా, షిల్ట్ తీయడం కోసమేనా ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం కేటాయించలేదని ఈ విషయాన్ని అప్పటి ఎమ్మెల్యే నిధులు కేటాయించాలని సీతక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిందని కానీ నేడు సీతక్క మంత్రిగా ఉండి కాలువల మరమత్తులకు డబ్బులు కేటాయించకుండా, షిల్ట్ తీయకుండా కూడా నిధులు కేటాయించలేదన్నారు. వెంటనే మంత్రి సీతక్క స్పందించి శాశ్వతంగా లైనింగ్ చేయాలని, వెంటనే షీల్ తీయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో కాలువ గండి పూడ్చిన రైతులకు నీరు వచ్చే అవకాశాలు కూడా లేవన్నారు. ఇప్పుడు ఎండిపోయిన పొలాలు నీళ్లు వచ్చిన ఈ పొలాలు పూర్తిగాఇప్పటికే ఎకరాకు 30000 రూపాయలు పెట్టుబడి పెట్టారని పేర్కొన్నారు. అధికారులు ఎండిపోయిన పంటలు పరిశీలించి ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో రైతుల సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొదిళ్ల చిట్టిబాబు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రైతులు రసపుత్ రవి, పుప్పాల రాజన్న, మారబోయిన సారయ్య, కోటి, రైతులు పాల్గొన్నారు.

# సుభాష్ ఆకస్మిక మరణం జర్నలిస్ట్ సమాజానికి తీరని లేటు

### ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ఆరూరి

హనుమకొండ , అక్టోబర్ 14, మేజర్ న్యూస్: సుభాష్ ఆకస్మిక మరణం జర్నలిస్ట్ సమాజానికి తీరని లోటని వరంగల్ పశ్చిమ , స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్య క్షులు వేముల నాగరాజు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ లు అన్నారు. సోమవారం ఉదయం తీవ్ర గుండె పోటుకు గురై చికిత్స పొం





దుతూ సినియర్ జర్నలిస్ట్ నాయకపు సుభాష్ మృతి చెందగా భీమారంలోని వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ గా ప్రజా సమస్యల పై అంకిత భావంతో పని చేసే వారని , అలాంటి వ్యక్తి నేడు ఆకాల మరణం చెంది మన మధ్య లేడు అనే నిజాన్ని నమ్మలేక పోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, సినియర్ జర్నలిస్టులు, వివిద పత్రికలో పని చేస్తున్న జర్నలిస్టులు పాల్గొన్నారు.







# నియోజక వర్గానికి ఎమ్మెల్యేనే బాస్

### మచ్చలేని నాయకుడు రేవూరి ప్రకాష్ రెడ్డి

### విభజన రాజకీయాలు చేయని నాయకుడు

### మంత్రి కొండా సురేఖ సంయమనం పాటించాల్సింది

### ఎమ్మెల్యే ఫోటో లేకుండా ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన వారిని ప్రోత్సహించవద్దు

### కార్యకర్తల అందరి కృషితోనే కాంగ్రెస్ గెలుపు

### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

పరకాల, అక్టోబర్ 14, మేజర్ న్యూస్: పరకాల అసెంబ్లీ నియోజక వర్గానికి నాయకుడు ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి అని, ఆయనకు తగిన గౌరవం కల్పించాల్సిన బాధ్యత నాయకులు ,కార్యకర్తల అందరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. సోమవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ తో కలిసి ఆయన మాట్లాడుతూ కార్యకర్తల అందరి కృషితోనే పరకాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని, అన్ని రకాలుగా అభివృద్ధిలో వెనుకబడిన పరకాలను అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చేందుకు గత పది నెలల కాలం నుండి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ధర్మారంలో జరిగిన దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపే ఫ్లెక్సీలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఫోటో పెట్టకపోవడం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అనిల్ పై దాడి చేయడం బాధాకరమని దీన్ని ఖండిస్తున్నాం అని తెలిపారు. ఆదివారం జరిగిన సంఘటనలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కార్యకర్తలకు నచ్చ చెప్పాల్సి ఉండేదని తెలిపారు. పరకాల నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యేతో పాటు మంత్రి కొండా సురేఖ సహకారం కూడా అవసరం అన్నారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్న కార్యకర్తలను కొత్త ,పాత అనే తేడా లేకుండా అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారని కార్యకర్తలను విభజించే వ్యక్తి కాదు అని తెలిపారు. ధర్మారం ఘటనను కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరుగా చూడొద్దని ఆయన కోరారు. రాజకీయ జీవితంలో రేవురి ప్రకాష్ రెడ్డిది మచ్చలేని చరిత్ర అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపులో ప్రతి కార్యకర్త కృషి ఉందని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన పది నెలల కాలంలో ఏనాడూ రేవూరి , కొండ , ఇనగాల వర్గమని ఎప్పుడు చూడని నాయకుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అని తెలిపారు. కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ , కౌన్సిలర్లు ఒంటేరు సారయ్య, పంచగిరి జయమ్మ, మడికొండ సంపత్, పోరండ్ల సంతోష్, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గోనాద్, కాంగ్రెస్ నాయకులు మడికొండ శ్రీనివాస్, నల్లెల అనిల్ కుమార్, మహిళా కమిటీ సభ్యులు లక్కం వసంత,గొట్టే రమేష్,సూదమల్ల కిషోర్, ఒంటెరు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.





### లారీ టైర్ల కింద పడి యువకుడి మృతి



తొర్రూర్ అక్టోబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య )తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం క్రాస్ రోడ్ వద్ద వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిపై బైక్ ను ఢీకొన్న బోర్ వెల్ లారీ.. బైక్ పై వెళుతున్న ఫోటో గ్రాపార్ కున వరుణ్ (20) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందినా డు.మృతునిది మేడ్చల్ జిల్లా (హైదారాబాద్) సూరారం.ఫ్రెండ్ సూర్యతో కలిసి బైక్ పై హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్తుండగా ఘటన.సూర్య స్వల్ప గాయాల తో బయట పడ్డాడు.

## శైలజ కుటుంబానికి ఆర్థిక సహాయం



మరిపెడ,అక్టోబర్ 14,మేజర్ న్యూస్ (సూర్య):మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలోని అనారోగ్యంతో శైలజ మృతి చెందింది. 2011-12 సంవత్సర 10వ తరగతి చదువుకున్న చిన్న నాటి మిత్రులు శైలజ కుటుంబానికి అండగా నిలబడ్డారు.30 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్ ను కుటుంబ సభ్యులకు అందజేశారు.అదేవిధంగా పిల్లలకు బట్టలు సహాయం కోసం 1500 రూపాయలు అందజేశారు.

### అంటరానితనంపై అలుపెరుగని సమరం అంబేద్కర్ ది

### - విగ్రహ ఆవిష్కరణలో మాజీ సర్పంచ్ ప్రభాకర్



మరిపెడ,అక్టోబర్ 14,మేజర్ న్యూస్(సూర్య):దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ తన జీవిత కాలం చేసిన పోరాటం మరువలేనిది.అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోతుంది అని విగ్రహ దాత ఉల్లేపల్లి మాజీ సర్పంచ్ చిరుబోయిన ప్రభాకర్ అన్నారు.సోమవారం అంబేద్కర్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.ఆర్. అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా,రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా పేరుగాయించిన గొప్ప వ్యక్తి అని కొనడారు.అంతకంటే మిన్నగా రాజకీయ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో చలమల్ల శ్రీనివాస్ రెడ్డి,గుండ వీరన్న, పానుగంటి వివాకర్,మోర వెంకన్న,రాసమల్ల సత్యనారాయణ,మద్దోజు మురళీకృష్ణ కుడితేట్టి రాజబాబు,పాల్వాయి సతీష్, కంచనపల్లి నవీన్,కంచనపల్లి ప్రవీణ్,నావిల వెంకన్న,సంద్ర బిక్షం,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరపాలి





### -విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలి

### -జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

### -డోర్నకల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

డోర్నకల్:అక్టోబర్ 14: మేజర్ న్యూస్ (సూర్య)ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి కేసులు నమోదు చేసి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఉదయం డోర్నకల్ పోలీస్ స్టేషన్ పనితీరును పరిశీలించేందుకు ఆకస్మికంగా సందర్శించారు.మొదట పోలీస్ సిబ్బంది యొక్క గౌరవ వందనం స్వీకరించరు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు,పలు కేసులలో సీజ్ చేయబడిన వాహనాలు పరిశీలించారు పోలీస్ సిబ్బంది యూనిఫామ్,నీట్ టర్న్ అవుట్,కిట్ ఆర్టికల్స్ పరిశీలించారు పోలీస్ రిసెప్షన్ సెంటర్ లోని మహిళా కానిస్టేబుల్ (రెసిప్షనిస్ట్ )రికార్డులు తనిఖీ చేశారు.మహిళా సహాయక కేంద్రం రికార్డ్స్ పరిశీలించారు సీసీ కెమెరాలు పనితీరు అడిగి తెలుసుకున్నారు.ఈ కాప్స్ రైటర్ రూమ్ లో విధులు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ

విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలని,పోలీస్ స్టేషన్లకు వచ్చే అర్జీల విచారణకోసం అప్పగించే భాధ్యతలను పోలీస్ అధికారులకు సీరియస్ గా తీసుకొని విచారణ చేపట్టాలని అన్నారు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని అన్నారు కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. ప్రతి కేసులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలని,సరిహద్దు రాష్ట్రాల



నుండి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రి గస్తీ,పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్ కు ఇటీవల వచ్చిన ఫిర్యాదులపై చేపట్టిన విచారణ నివేదికలను,రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని,పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని,బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు.ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది,అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.చివరిగా ఎస్పీ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు

ఎస్పీ వెంట డిఎస్పీ తిరుపతి రావు,డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,డోర్నకల్ సీఐ రాజేష్,ఎస్.ఐ వంశీదర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## డీఎస్సీ లో తెలుగు పండిట్ గా ఎంపికైన రవికి గణ సత్కారం



### -జాతీయమాలమహానాడు గ్రామ అధ్యక్షులు రమేష్

నెల్లికుదురుఅక్టోబర్ 14 మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ ప్రభుత్వం ఇటీవలె వెలువరిచిన డీఎస్సీ ఫలితాలలో మండలంలోనినైనాల గ్రామానికి చెందిన బొడ్డు రవికుమార్ తెలుగు పండిట్ గా ఎంపిక కాగా సోమవారంజాతీయమాలమహానాడు గ్రామ అధ్యక్షులుబొడ్డు రమేష్ ఉపాధ్యాయుడిగా ఎంపికైన బొడ్డు రవికిశాలువా కప్పిఘనంగా సన్మానించారు.అనంతరం రవి మాట్లాడుతూ తన తండ్రి రిటైర్డ్ హెడ్మాస్టర్ బొడ్డు వెంకటయ్యను ఆదర్శంగా తీసుకొనిచదువుకున్నానని,నా జీవిత కళ నెరవేరిందనిఅన్నారు.తనకు సహకరించిన ప్రతి ఒక్కరికిప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోజేఎంఎంనాయకులుమయ్యసాయిలు,సిలువేరు శ్రీనివాస్,సహదేవుడు,పూర్ణచందర్,సురేష్, నవనీత్,నాగరాజు, ప్రశాంత్, రాజకుమార్,ఉమ,మమత తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ లైన్ మెన్ గా బాధ్యతలు స్వీకరణ - జాయినింగ్ ఆర్డర్ కాపీ అందజేత



మరిపెడ,అక్టోబర్ 14,మేజర్ న్యూస్(సూర్య):తొర్రూర్ సబ్ స్టేషన్ లో బాధ్యతలు నిర్వహిస్తున్న పాషా సోమవారం బదిలీపై మరిపెడ సబ్ స్టేషన్ కు లైన్ మెన్ గా బాధ్యతలు స్వీకరించారు. వారికి మరిపెడ ఏఈ పావని పాషా కు జాయినింగ్ ఆర్డర్ కాపీ అందజేశారు.వారి వెంట ఐ ఎన్ టి యు సి డివిజన్ కార్యదర్శి వీరసోములు,స్వామి,రెడ్డి, రాష్ట్ర నాయకులు సికిందర్, సైదులు,మరిపెడ విద్యుత్ ఇబ్బందులు తదితరులు ఉన్నారు

## చదువుకు పేదరికం అడ్డుకాదు.

**ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన మరిపెల్లి సాయికుమార్.**

**తల్లిదండ్రుల కలను నెరవేర్చిన కుమారుడు.**



కురవి,,అక్టోబర్, 14, మేజర్ న్యూస్ (సూర్య ):చదువుకు పేదరికం అడ్డుకాదని మహబూబాబాద్ జిల్లా,కురవి మండలం ఓ మారుమూల గ్రామం రామచంద్రపురం దళిత పేద కుటుంబం చెందిన మరిపెల్లి యల్లయ్య,లచ్చుమ్మ దంపతుల కుమారుడు మరిపెల్లి సాయికుమార్ తొలి ప్రయత్నంలోనే రెండు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి నిరూపించాడు.ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ డిఎస్సిలో 6వ,ర్యాంక్ ద్వారా స్కూల్ అసిస్టెంట్,ఫిజికల్ ఎడ్యుకేషన్ పి.డి.,గురుకుల బి.సి సంక్షేమ పీ.ఈ.టీ ఉద్యోగం సాధించిన,తెలంగాణ విద్యాశాఖ ఇచ్చిన నియామక పత్రాన్ని కన్నతల్లిదండ్రుల చేతుల మీదుగా అందుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఊరికి సరైన రోడ్లు చదువుకోవడానికి కరెంటు లేక ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ కన్నతల్లిదండ్రుల కష్టార్జితంతో చదువుకున్నానని ఆయన అన్నారు.తమ తల్లిదండ్రులు ఒక పూట తింటు మరో పూట పస్తులు ఉంటూ,కడుపుకట్టుకొని తనను చదివించారన్నారు.తల్లిదండ్రులకలను నెరవేర్చిన కుమారుడు సాయిని స్థానికులు అభినందించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పరిసరాల పరిశుభ్రత-డాక్టర్ జి గోపీనాథ్







ధర్మసాగర్ అక్టోబర్ ,14 (మేజర్ న్యూస్) ధర్మసాగర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సోమవారం పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడానికి శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి గోపీనాథ్ ఆధ్వర్యంలో ఆశాలు, ఏఎన్ఎంలు, పల్లె ఆసుపత్రి వైద్యులు, హెల్త్ అసిస్టెంట్లు, హెల్త్ సూపర్వైజర్లు కలిసి సమావేశం నిర్వహించుకుని పరిశ్రమలు పరిశుభ్రపరచుకున్నారు. సమావేశంలో డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల నమోదు, బీపీ షుగర్ పేషెంట్లను గుర్తించుట తదితర అంశాలపై ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్లు పూర్తి చేయాల్సిందిగా వైద్యాధికారి కోరారు. సమావేశ అనంతరం ఆసుపత్రిలోని చెట్లు సేవలను శుభ్రం చేసుకున్నారు. వైద్యాధికారి డాక్టర్ జి గోపీనాథ్, పల్లె ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అలేఖ్య, డాక్టర్ రుచిత, డాక్టర్ భారతి, హెల్త్ సూపర్వైజర్లు రామ్మోహన్, హెల్త్ అసిస్టెంట్లు కరుణాకర్, సత్య ప్రకాష్ కృష్ణమూర్తి, ఏఎన్ఎం సుజాత, విజయ ,ప్రశాంతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి



## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్14,మేజర్ న్యూస్ (సూర్య):జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలలు, మన ఊరు - మన బడి, పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే గుర్తించబడి కొనసాగుతున్న పాఠశాలల అభివృద్ధి పనులు,(438) అమ్మ ఆదర్శ పాఠశాలల, త్రాగు నీరు, సరఫరా, టాయిలెట్స్ , విద్యుత్ సరఫరా, మైనర్ రిపేర్స్ , బాలికలకు ప్రత్యేక టాయిలెట్స్, పనులు, (315) మన ఊరు - మన బడి, క్రింద కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం, పెయింటింగ్స్, గ్రీన్ చాక్ బోర్డు, టేబుల్స్, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి తదితర పనులలో పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలని, సంబంధిత పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్, టీజీ డబ్ల్యూఐసి, శాఖలను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠశాల అభివృద్ధి, అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి, పనులను పూర్తి చేసి విద్యార్థిని, విద్యార్థులకు హ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించడం కోసం కృషి చేస్తుందని అన్నారు.ఈ సమావేశంలో (ఇన్చార్జి) డిఈఓ శ్రీరాములు, ఈఈ పంచాయతీరాజ్, విద్యాసాగర్, ఈఈ ఆర్ అండ్ బి, భీమ్లా నాయక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, వీరభద్రం, ఈఈ టీజీ డబ్ల్యూఐసి, నరేందర్, సిపిఓ సుబ్బారావు, వెల్ఫేర్ ఆఫీసర్ వరలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులుపాల్గొన్నారు.

## ట్రాన్స్ఫర్ పై వెళ్లిన డివిజన్ కార్యదర్శి మరియు లైన్ ఇన్స్పెక్టర్ వీరసోములు టీజీ ఎన్ పి డి సి ఎల్



పెద్ద వంగర అక్టోబర్14 సూర్య మేజర్ న్యూస్పెద్ద వంగరవ మండలం వడ్డే కొత్తపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల వడ్డే కొత్తపల్లి గ్రామానికి లైన్ ఇన్స్పెక్టర్ గా మరియు డివిజన్ కార్యదర్శిగా సేవలందించినటువంటి వీరసోములు ఈరోజు బదిలీపై నెల్లికుదురు సబ్ డివిజన్లో ట్రాన్స్ఫర్ అవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో 327 యూనియన్ కార్మికులు మరియు  వెంకన్న లైన్మెన్ రవీందర్ లైన్మెన్ యాకూబ్ రెడ్డి లైన్మెన్ రంగారెడ్డి లైన్మెన్ వెంకన్న మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది

# వాహన మరమత్తులలో జాప్యాన్ని నివారించండి





## ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించిన నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ ప్రతినిధి అక్టోబర్14 మేజర్ న్యూస్(సూర్య)పారిశుద్ధ్య వాహన మరమ్మత్తులలో జాప్యాన్ని నివారించాలని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి  అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్లలో పారిశుద్ధ్య వాహన మరమ్మత్తులు, పెండింగ్,వాటి స్థితిగతులపై ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులతో మేయర్ సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వాహన మరమ్మతులలో జాప్యం వల్ల నగరం లోని చెత్త తరలింపులో ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నందున,రిపేర్ కోసం షెడ్డు కు వచ్చే వాహనాలను ఎప్పటికప్పుడు రిపేర్ అయ్యేలా శానిటేషన్,ఇంజనీరింగ్ అధికారులు సమష్టిగా పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని వాహనాల పీరియాడిక్ సర్వీసింగ్ దశలవారీగా నిర్వహించి మంచి కండిషన్లో ఉండేలా చూడాలని ఆదేశించారు. వాహనాల మరమ్మతుల టెండర్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఈ. లు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సిఎం హెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి,ఎం హెచ్ ఓ రాజేష్, ఈ. ఈ లు నరేందర్, సంతోష్ బాబు,డీఈ లు కార్తీక్ రెడ్డి, రాజ్కుమర్, రంగారావు, సారంగం, ఐటి మేనేజర్ రమేష్,ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు

# అరాచకం సృష్టిస్తున్నారా








### - కాంగ్రెస్ కార్యకర్తల్లో మొదలైన కలవరం
### -ప్రజల్లోను ప్రతిపక్షాల్లోనూ అదే పరిస్థితి
### -ఖాఖీల్లోను మొదలైన భయాందోళన
### -రాణాలే కేంద్రంగా కాంగ్రెస్ రాజకీయ వార్ ఆధిపత్య పోరుతో ఆగమౌవుతున్న పార్టీ శ్రేణులు

**వరంగల్ క్రైమ్ బ్యూరో అక్టోబర్ 14 సూర్య న్యూస్:** ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ అధినాయకులు ఆధిపత్య పోరుతో అరాచకం సృష్టిస్తున్నారు. గోరుతో పోయేదాన్ని గొడ్డలి దాక తీసుకువచ్చి రాణా మెట్లు ఎక్కుతున్నారు. సొంత పార్టీ కార్యకర్తలపైనే కేసులు నమోదు చేయించి కలవరం సృష్టిస్తున్నారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి వ్యక్తిగత కక్షలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. సొంత పార్టీ నాయకులతో ప్రమాదం పొంచి ఉందని పార్టీ కార్యకర్తలే కలవర పడుతున్నారు. వర్గాల పేరుతో విడదీసి అక్రమ కేసులు పెట్టిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో మొదలైన కలవరం.

**క్యాడర్లో కలవరం**

దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా పార్టీ జెండా మోసిన కార్యకర్తల్లో కలవరం మొదలైందని పార్టీ అధికారంలోకి వచ్చాక అక్రమ కేసులకు బలి కావాల్సి వస్తుందని కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అవే బెదిరింపులు కేసులు ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా ఇవే కేసులు బెదిరింపులు అని మనోవేదనకు గురవుతున్నారు. కాంగ్రెస్ అధినాయకుల ఆధిపత్య పోరులో సామాన్య కార్యకర్తలు బలి కావడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అధిష్టానం చొరవ తీసుకొని ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధినాయకుల మధ్య సయోధ్య కుదుర్చాలని లేకుంటే రానున్న స్థానిక ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

**కాఖీల్లోనూ కలవరమే..**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కాకముందే జిల్లాలో పనిచేస్తున్న పోలీసు ఇన్స్పెక్టర్లు కలవర పడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇప్పటికే గ్రేటర్ వరంగల్ పరిధిలో పది నెలల్లో సుమారు పాతికమంది సీఐలు మారడం గమనార్హం. కొందరు అధికారులు బదిలీపై వెళ్తే మరికొందరు అక్రమ ట్రాన్స్ఫర్లకు గురవుతున్నారు. కాఖీల విధులకు ఖద్దరు చొక్కలు ఆటంకం కల్పించడమే ప్రధాన కారణంగా పోలీస్ శాఖలోనూ నగర ప్రజల్లోనూ గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యేలు మంత్రులు ఎప్పుడు ఏం చేస్తారో అర్థం కావడం లేదని  తాజాగా గీసిగొండ పోలీస్ స్టేషన్ పంచాయతీ ఉదాహరణగా చెబుతున్నారు. ఎవరి మాట వినకుంటే ఏ రకమైన వేటు పడుతుందోనని శాఖలోను భయం మొదలైందని కొందరు సీనియర్ అధికారులు వాపోతున్నారు.

**ప్రజల్లోనూ కలవరమే**

గత కొన్ని నెలలుగా ఉమ్మడి వరంగల్ రాజకీయ పరిణామాలు చూస్తుంటే నగర ప్రజల్లోనూ కలవరం మొదలైంది. ప్రజల సమస్యలు పక్కనపెట్టి వ్యక్తిగత పక్షులకు రాజ్యం పోయడమేంటని నగరవాసులోనూ చర్చనీయాంశం అవుతుంది. అదినాయకుల మధ్య గొడవలు సొంత పార్టీ కార్యకర్తలపై కేసులు నమోదు చేయించి ప్రజలకు ఏం సంకేతం ఇస్తున్నారన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. పదిఏళ్ల ప్రభుత్వాన్ని కూలగొట్టి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే నాయకులు చేస్తున్నది ఏంటని అభిమానులు రాజకీయవేత్తలు సామాజికవేత్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లాలో అక్రమ కేసులు బదిలీలను చూస్తుంటే పోలీసు అధికారులు సామాన్య ప్రజలు ఆవేదన పరిస్థితి నిజమేనని చెప్పకనే చెబుతోంది. కాంగ్రెస్ అధిష్టానం ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధి నాయకులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.